క్లుప్తంగా

మంచి చేశాం.. ఆదరించండి



కోటలో ప్రచారం చేస్తున్న నాయకులు

కోట : మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. వారు సోమవారం కోట పంచాయతీ అకుతోటవీధిలో ఇంటింటా ప్రచారం చేశారు. మేలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ మొబీన్, సర్పంచ్ వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

ముగిసిన సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలు

కోట: గూడలిలో శ్రీకామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిసినట్లు దేవదాయశాఖ ఈవో శశాంక్ తెలిపారు. సోమవారం ఉదయం రుద్ర హోమం, పూర్ణాహుతి చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవారికి అశ్వవాహనంపై గ్రామోత్సవం, స్వామి వారి ఏకాంత సేవ నిర్వహించారు. గునపాడుకు చెందిన కేతిరెడ్డి శేషురెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

ఎన్‌బీకేఆర్ అధ్యాపకుడికి డాక్టరేట్



డాక్టరేట్ పొందిన అధ్యాపకుడిని అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట : విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ సీఎస్‌ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గజ్జల వెంకట కొండారెడ్డికి చెన్నైకి చెందిన నవిత డీమ్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఆయన ఏ కాంప్రహెన్సివ్ ఎగ్జామినేషన్ ఆఫ్ పోలార్ ఐస్ డైనమిక్స్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. డాక్టరేట్ గ్రహీత వెంకట కొండారెడ్డిని సోమవారం కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, నారాయణరావు అభినందించారు.

పరామర్శ



చెంగయ్యను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: మండలంలోని ముమ్మారెడ్డిగుంటకు చెందిన వైఎస్సార్ సీపీ దళిత నాయకుడు మట్టిపాటి చెంగయ్యను డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పరామర్శించారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సోమవారం ముమ్మారెడ్డిగుంటకు చేరుకున్నారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మస్తానయ్య, జితేంద్ర, గోపాలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

గూడూరు రూరల్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, ఎంఈవో–2 కాంచన పిలుపునిచ్చారు. గూడూరులోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ యువత ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు. 85 ఏళ్లు పైబడిన వారు, 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు ఫారం–12 డీ ద్వారా ఇంటి నుంచే ఓటు వేయవచ్చన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, స్వీప్ టీం సభ్యులు బి.శివకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి మహేష్ పాల్గొన్నారు.

సైదాపురంలో..



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సైదాపురం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంఈవో దయాకర్ కోరారు. ఆయన సోమవారం సైదాపురంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమన్నారు. డీటీ అనురాధ తదితరులు పాల్గొన్నారు..

నేడు సైదాపురంలో నేదురుమల్లి ప్రచారం

సైదాపురం : వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మండలంలో ప్రచారం చేయనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులురాజు తెలిపారు. మండలంలోని లింగసముద్రం, తోకలపూడి, తిప్పిరెడ్డిపల్లి, సముద్రాలవారి కండ్రిగ గ్రామాల్లో రోడ్ షో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం





ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రచారం చేస్తున్న ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్

- హామీలు వంద శాతం అమలుచేసిన ఘనత సీఎం జగనన్నదే
- ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి
- వాకాడులో ఎన్నికల ప్రచారం

వాకాడు : వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ఈ ఐదేళ్లలో పేద ప్రజలు బాగుపడ్డారని తిరుపతి ఎంపీ గురుమూర్తి, వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వారు సోమవారం సాయంత్రం గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌తో కలిసి వాకాడులో ప్రచారం చేశారు. స్థానిక అశోక్ స్తంభం కూడలి నుంచి బీసీ కాలనీ వరకు రోడ్‌షో నిర్వహించారు. వారికి ప్రజలు అడుగడుగునా హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలతో వలంటీర్ వ్యవస్థను అడ్డుకుని వృద్ధులను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. ప్రజల్లో జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు కూటమి కుట్రతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. 'మీరు రాయితో కొట్టారు.. కాని రేపు మే 13న జరిగే ఎన్నికల్లో జనం మిమ్మల్ని ఓటుతో కొట్టి శాశ్వతంగా ఇంటికి పంపడం ఖాయం' అని హెచ్చరించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. టీడీపీ, జనసేన చేసిన రాళ్లదాడిలో జగనన్నకు తగలరాని చోట తగిలి ఉంటే ఏమయ్యేదని, ఇలాంటి నీచమైన రాజకీయాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని నిలదీశారు. అధికారం కోసం చేసిన దుర్మార్గాలను ప్రజలు గమనిస్తున్నారన్నారని పేర్కొన్నారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ కూటమి దాడి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక నాగార్పమ్మ ఆలయంలో జగనన్న కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు, కార్యకర్తలతో సమావేశమై కీలక విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, కె దామోదర్‌రెడ్డి, ఆర్ రామకృష్ణ, డి అజిత్‌కుమార్ రెడ్డి, ఎస్ హిమకుమార్‌రెడ్డి, డి నాగూర్‌రెడ్డి, వి నాగభూషణమ్మ, మధురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, పి రాజశేఖర్‌రెడ్డి, జి సుధాకర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, వై శివారెడ్డి, పి కోటిరెడ్డి, ఎస్ పెంచలరెడ్డి, జి వెంకటేశ్వర్లురెడ్డి, వి జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నను గెలిపించండి



14వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ అరి శంకరయ్య

వెంకటగిరి రూరల్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగనన్నను మరోసారి గెలిపించాలని కౌన్సిలర్లు పేర్నేటి సుబ్బారావు, మాదా జానకిరామయ్య, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు తంగా పేచిరాజ్, మల్లిరెడ్డి, అరిశంకరయ్య, షేక్ పహిదా కోరారు. వారు సోమవారం వెంకటగిరి మున్సిపాలిటీలోని 1, 6, 7, 14, 19 వార్డుల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూనా మల్లికార్జున్, మేకల శ్రీనివాసులు, వలికల కృష్ణయ్య, చంద్రశేఖర్, సునీల్, పరమేశ్వరయ్య, మల్లీశ్వరి, గోపమ్మ, సిద్దమ్మ, విజయమ్మ, రాజారెడ్డి, శంకర్‌రెడ్డి, గురువారెడ్డి, అంజనేయులు, కళ్యాణ్, ఆనంద్, ఆడపాల ప్రతాప్, సుబ్రమణ్యం, మంగమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

నా బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి



మహిళలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

బాలాయపల్లి(సైదాపురం) : ప్రజలకు సేవ చేయడానికి తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మీ ముందుకు వచ్చాడని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే సేవకుడిలా పనిచేస్తాడని పేర్కొన్నారు. ఆమె సోమవారం బాలాయపల్లి మండలంలోని అంబలపూడి, వాక్యాం, నిండలి గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఉమ్మడి రాష్ట్రంలో తాను, తన భర్త దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచి పనుల గురించి తెలియజేశారు. ఇంటి వద్దకే పరిపాలనను తీసుకువచ్చారని చెప్పారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తాళ్లూరు వెంకట బంగారు ప్రసాద్ చౌదరి, వెంకటరమణారెడ్డి, రాంబాబు నాయుడు, గోపాల్‌యాదవ్, మల్లెల వెంకటేశ్వర్లు, బాబురెడ్డి, రాజేష్‌రెడ్డి, గంగాధర్, మాధవ, ఈశ్వరయ్య, అంకయ్య, వెంకటనరసయ్య, సర్పంచ్ మల్లికార్జున్, కృష్ణయ్య, సత్యమ్మ, రత్నంరాజు, నందరాజు, సుధాకర్‌రాజు, శంకర్‌నాయుడు, ముని వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

రాజీనామా చేసిన వలంటీర్లకు బెదిరింపులు

చిల్లకూరు: టీడీపీ, జనసేన నాయకులు వలంటీర్‌ను కించపరుస్తూ దుర్భాషలాడారు. ఇప్పుడు వల్లమాలిన ప్రేమ చూపిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే భారీగా తాయిలాలు ఇస్తామని ప్రెస్‌మీట్లలో చెబుతున్నారు. మరోవైపు రాజీనామా చేసిన వలంటీర్లకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. గూడూరు పట్టణానికి చెందిన 1, 2, 6, 7 సచివాలయాలు, చెన్నూరులోని సచివాలయానికి చెందిన 40 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు వారికి గాలం వేసేందుకు ప్రయత్నించారు. ఒకరు తాయిలాలు ఇస్తామంటే మరొకరు బెదిరింపులకు దిగినట్టు సమాచారం.

కలిమిలికి సముచిత స్థానం



మాట్లాడుతున్న మక్కిలి రామచంద్రారెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ నాయకుడు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ పరిశీలకులు మక్కిలి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కలమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అభిప్రాయ భేదాల వల్ల ఆయనను సస్పెండ్ చ చేసినట్లు తెలిపారు. పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచారించి సస్పెన్షన్‌ను ఎత్తివేశారని పేర్కొన్నారు. కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన దిశగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, రూరల్ నాయకులు తంబిరెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

దొరవారిసత్రం : మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శివరాజు ఆదేశించారు. ఆయన సోమవారం పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే చేతి బోర్లకు మరమ్మతులు చేయించాలన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా తాగునీటి సమస్య లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ తెలిపారు. తహసీల్దార్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు పెంచలకోనలో శ్రీరామనవమి వేడుకులు

రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఉదయం శ్రీవారి అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, కల్యాణోత్సవం, సాయంత్రం బంగారు హనుమంత సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే రాపూరు శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

కట్టువాపల్లి ఎస్సీ కాలనీలో ప్రబలిన జ్వరాలు



జ్వరాలతో బాధపడుతున్న ఎస్సీలు

దొరవారిసత్రం : మండలంలోని పూలతోట గ్రామ సచివాలయం పరిధిలోని కట్టువాపల్లి ఎస్సీ కాలనీలో జ్వరాలు ప్రబలాయి. ప్రజలు ఎక్కువ మంది జ్వరాల బారిన పడి సూళ్లూరుపేట, నాయుడుపేటలోని ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు. కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నాయని వాపోతున్నారు. వైద్యాధికారులు స్పందించి స్థానికంగా వైద్య శిబిరం నిర్వహించి చికిత్స అందించాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య



మాట్లాడుతున్న మాదాసు గంగాధరం, పవన్

కలువాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాయితో దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, ఆయన తనయుడు కలువాయి మండల జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ ఖండించారు. వారు సోమవారం కుల్లూరులో విలేకరులతో మాట్లాడారు. సీఎం జగనన్నకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చేసి ఓర్వలేకే ఇలాంటి దాడులకు దిగుతున్నారని దుయ్యబట్టారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుల్లూరు ఉప సర్పంచ్ పొంకు శ్రీనివాసులు, నాయకులు శ్రీరాములు, సురేష్, మెంటా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీవో గిరిబాబు

చిల్లకూరు : మండలంలోని నెలబల్లిరెట్టపల్లిలో ఉపాధి హామీ కింద చేస్తున్న కమ్యూనిటీ పాండ్‌ల పనులను సోమమువారం ఏపీవో గిరిబాబు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు వేకువజామునే పనులు చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం ఎండ తగ్గిన తర్వాత పనులు చేసుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని పేర్కొన్నారు. దీనిని కూడా కూలీలు వినియోగించుకోవాలని కోరారు.

జోరుగా ఉపాధి పనులు

సైదాపురం: మండలంలోని చాగణం గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు జోరుగా జరుగుతున్నాయి. పొలాల్లోకి వెళ్లే పంట కాలువల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సుమారు 50 మందికి పైగా కూలీలు పనుల్లో పాల్గొంటున్నారు. వారికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీవో చంద్రయ్య తెలిపారు.

జగనన్న కోసం అందరూ సిద్ధం



ప్రచార ర్యాలీలో ఎంపీచ ఎమ్మెల్యేలతో పాటు పార్టీ శ్రేణులకు హారతుల ఇస్తు స్వాగతం పలికిన ప్రజలు

- ఎమ్మెల్యే కిలివేటి. ఎంపీ గురుమూర్తి
- నాయుడుపేటలో ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు



ఎమ్మెల్యే కిలివేటి, ఎంపీ గురుమూర్తిని భుజాలపై ఎత్తుకుని అభిమానం చాటుకుంటున్న యువత

నాయుడుపేట టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తెలిపారు. వారు సోమవారం నాయుడుపేటలో ప్రచారం చేశారు. ముందుగా పిచ్చిరెడ్డితోపు వీధిలోని విజయ గణపతి, పోలేరమ్మ, పిళ్లారి గుడుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వారికి ట్రాన్స్‌జెండర్లు గుమ్మడికాయలు, టెంకాయలు, నిమ్మకాయలతో దిష్టి తీసి దీవేనలు అందించారు. అమీర్ పావలీ దర్గా వద్ద ముస్లింలు సన్మానించారు. అనంతరం ప్రచార ర్యాలీని ప్రారంభించారు. వారికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ ర్యాలీ గాంధీపార్కు వీధి, పడమటి వీధి, గడియారం సెంటర్, బజారు వీధి, దర్గా ప్రధాన వీధి మీదుగా పాత బస్టాండు వద్దకు చేరుకుంది. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వారు నివాళులర్పించారు. మాట్లాడుతూ సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే జగనన్నే రావాలన్నారు. కరోనా సమయంలో ఆర్థిక ఇబ్బందులు నెలకొన్నా సంక్షేమాన్ని ఆపలేదని గుర్తు చేశారు. ప్రజల భయాందోళనను తొలగించి మెరుగైన వైద్య సేవలు అందించారని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ హైదరాబాద్‌లో ఇళ్ల నుంచి బయటకు రాలేదన్నారు. ఎన్నికలు రాగానే వారికి ప్రజలు గుర్తుకు వచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు అవిచేస్తాం.. ఇవి చేస్తామని అబద్ధపు హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచిన వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించి ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి తమను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, మహిళా రాష్ట్ర కార్యదర్శి రత్నశ్రీ, మండల కన్వీనర్లు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, పాదర్తి హరినాథ్‌రెడ్డి, టీఎంఆర్ గ్రూప్ సంస్థలకు చెందిన తంబిరెడ్డి మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పార్టీ వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి



వాటంబేడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- తడ మండలంలో ప్రచారం ప్రారంభం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట/తడ: వైఎస్సార్ సీపీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన సోమవారం తడ మండలంలో ప్రచారం ప్రారంభించారు. కారిజాత, పాములమిట్ట, వాటంబేడు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, వారు పొందిన పథకాలను వివరించారు. ఆయనకు గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారని తెలిపారు. తద్వారా పేదలు తమకాళ్లపై తాము నిలబడగలిగే శక్తిని సాధించారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో జన్మభూమి కమిటీలకు కాసులు ఇచ్చిన వారికే పథకాలు అందాయన్నారు. ఇప్పుడు మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కటంటే ఒక్కటి కూడా మంచి చేయని చంద్రబాబుకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మండలంలోని కారిజాత, వాటంబ పంచాయతీల్లో భూగర్భ జలాలు ఉప్పునీళ్లు కావడంతో ఇక్కడ బోర్లు, బావులకు అవకాశం లేదని, దీనివల్ల నీటి సమస్య అధికంగా ఉందన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మండలంలో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజారంజక పాలన అంటే గొప్ప భవంతులు కాదని, పేదలకు కడుపు నిండా తిండి, నాణ్యతతో కూడిన విద్య, వైద్యం అందించడమేనన్నారు. ప్రస్తుతం నాడు– నేడు ద్వారా స్కూళ్లు, ఆస్పత్రులు మారినట్టు తెలిపారు. తద్వారా మంచి విద్య, వైద్యం అందిస్తున్నట్టు వివరించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

తడలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే సూళ్లూరుపేట కిలివేటి సంజీవయ్య, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు వేనాటి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో తడలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గృహసారథులు, బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి మనం అందించిన సంక్షేమ పథకాలను వివరించి మరో సారి ప్రజా పాలనకు సాయం చేయాలని కోరాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.ఆర్ముగం, ఎంపీపీ కె.రఘురెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆరోకె సుందర్‌రెడ్డి, నాయకులు ఎం వెంకటకృష్ణారెడ్డి, టీ కోదండం, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, తిరుమల్లై రెడ్డి, నాగరాజారెడ్డి, వాసుమొదలి, మురుగన్, శశికుమార్, శేఖర్‌బాబు, మునిరత్నంరెడ్డి, సత్తం శ్రీనివాసులు, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



పాత బస్టాండు వద్ద అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న చలమయ్య

గూడూరు రూరల్ : అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు అగ్నిమాపక అధికారి చలమయ్య కోరారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం గూడూ రు పాత బస్టాండ్, ఆర్టీసీ గ్యారేజ్, రైల్వే స్టేషన్ వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై ప్రయాణికులు, ప్రజలకు అవగాహన కల్పించారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్ : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని వెంకటగిరి అగ్నిమాపకశాఖ అధికారి నారాయణ తెలిపారు. ఆయన సోమవారం వెంకటగిరి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు.

రాపూరులో..

రాపూరు: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి కుప్పయ్య తెలిపారు. ఆయన సోమవారం రాపూరులోని ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీ, శ్రీనివాస సినిమా హాల్‌లోని సిబ్బందికి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది సుధాకర్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



దక్కిలి: ప్రచారం చేస్తున్న మస్తాన్ యాదవ్

దక్కిలి : ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నాయకుడు డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు. ఆయన సోమవారం మిట్టపాళెం, చెన్న సముద్రం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కే సుజాత, నాయకులు బీ కృష్ణ, కే ప్రభాకర్ బాబు, వెంకటాద్రి, ఖాదర్‌బాషా, రహంతుల్లా, మహ్మద్, కే పాపయ్య, రామయ్య పాల్గొన్నారు.